డిగ్రీలో చేరాలంటే 'దోస్త్' కట్టాల్సిందే..

- నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి
- నేటి నుంచి ఆన్‌లైన్‌లో అడ్మిషన్లు.. ఈ నెల 25 వరకు తొలి విడుత గడువు
- అందుబాటులో దోస్త్ వెబ్ సైట్, దోస్త్ మొబైల్ యాప్
- మూడు విడుతల్లో అడ్మిషన్ల ప్రవేశాల ప్రక్రియ
- జూలై 7తో అడ్మిషన్లు పూర్తి.. 8 నుంచి తరగతులు షురూ
- ఎంజీయూ పరిధిలో 83 కళాశాలలు.. 30వేల అడ్మిషన్లు

రామగిరి, మే 5 : రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కోర్సులో చేరాలంటే 'దోస్త్' కట్టాల్సిందే. డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల పారదర్శకత కోసం 2016 నుంచి రాష్ట్ర ఉన్నత విద్యామండలి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)ను అందుబాటులోకి తెచ్చింది. దీనికి సంబంధించి 2024-25 సంవత్సరానికి నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్రంలో నచ్చిన యూనివర్సిటీ పరిధిలో కళాశాలలను ఎంపిక చేసుకుని అడ్మిషన్ పొందేందుకు చక్కటి దిక్సూచి 'దోస్త్'. తొలి విడుత అడ్మిషన్లకు ఈ నెల 6నుంచి ఈ నెల 25 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. మూడు విడుతల్లో జరిగే అడ్మిషన్ల ప్రక్రియ జూలై 7తో ముగియనుంది. ఆ వెంటనే తొలి సెమిస్టర్ తరగతులు జూలై 8 నుంచి ప్రారంభమవుతాయి. విద్యార్థులు దోస్త్ వెబ్‌సైట్‌తోపాటు దోస్ మొబైల్ యాప్‌లో కూడా ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్లు చేసుకునే అవకాశం ఉంది. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 83 కళాశాలల్లో 30వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. గతేడాది 53 శాతం సీట్లు మాత్రమే నిండాయి. దోస్త్‌పై సందేహాలు, సూచనలకు ఎంజీయూతోపాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో హెల్ప్‌లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుతోపాటు తత్సమాన కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు డిగ్రీ ఆయా కోర్సులో చేరడానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

రిజిస్ట్రేషన్ చేసుకోండిలా...

దోస్త్‌తో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలో ప్రవేశం పొందే అవకాశం ఉంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి దోస్త్‌తో సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. విద్యార్థులు తమ ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. http://dost.cgg.gov.in వెబ్‌సైట్‌లోగానీ DOST మొబైల్ యాప్‌లోగానీ లాగిన్ కాగానే దోస్త్ ఐడీ, పిన్ నంబర్ వస్తుంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు విద్యార్థులు రూ. 200 క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించాలి. వీటిని ఉపయోగించి దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలి. ఓపెన్ అయిన సైట్‌లో యూనివర్సిటీ, కళాశాలల వారీగా ప్రాధాన్యత క్రమంలో కోర్సుల ఎంపిక, వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలి. కోరుకున్న కళాశాలలో సీటు వస్తే సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా కన్ఫర్మేషన్ చేసుకోవాలి. ఏ దశ కౌన్సిలింగ్‌లో అయినా సెల్ఫ్ రిపోర్టింగ్ ఎంచుకున్న కళాశాలకు వెళ్లి అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు చూపించాలి. వారు అక్కడ అడిగిన సర్టిఫికెట్స్‌ను అందజేసి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

కళాశాలల ఎంపిక ఇలా..

విద్యార్థి ఏ కళాశాలలో, ఏ గ్రూప్‌లో చేరదల్చుకున్నాడో వాటిని ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలి. ఎన్ని కళాశాలల్లో ఆ విద్యార్థికి సంబంధించిన కోర్సు ఉంటుందో వాటిని నమోదు చేసుకోవాలి. కళాశాలలు, గ్రూప్స్ ఎంపిక పూర్తి కాగానే సేవ్ బటన్ నొక్కితే వెంటనే సేవ్ అయిపోతుంది. అప్పుడు ఏ కళాశాలల్లో దరఖాస్తు చేసుకున్నామో అందుకు సంబంధించిన పత్రాలు జనరేట్ అవుతాయి. వాటిని ప్రింట్ కూడా తీసుకోవచ్చు.

దోస్త్ వెబ్‌సైట్ ఫోటో

ముఖ్యమైన తేదీలు ఇవే..

- డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్లకు ఫేజ్ -1 ఈ నెల 6 నుంచి 25 వరకు అవకాశం
- ఈ నెల 15 నుంచి 27 వరకు కళాశాలల ఎంపికకు వెబ్ ఆప్షన్స్
- జూన్ 3న వెబ్ ఆప్షన్ ఇచ్చిన విద్యార్థులకు తొలి విడుత సీటు అలాట్‌మెంట్
- జూన్ 4 నుంచి 10 వరకు అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో (కళాశాల ఫీజు, సీటు రిజ్వర్వేషన్ ఫీజు చెల్లించి) చేరడానికి ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.
- జూన్ 4నుంచి 13 వరకు రూ. 400 చెల్లించి రెండో ఫేస్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్స్, వెబ్ ఆప్షన్స్
- జూన్ 4 నుంచి 14వరకు కళాశాలల ఎంపికకు వెబ్ ఆప్షన్స్
- జూన్ 18న రెండో లిస్టులో సీటు అలాట్‌మెంట్ వివరాలు విడుదల
- రెండో లిస్టులో సీటు వచ్చిన విద్యార్థులు జూన్ 19 నుంచి 24 వరకు కళాశాలల్లో రిపోర్టు చేయాలి
- జూన్ 19నుంచి 25 వరకు మూడో విడుత రూ. 400 చెల్లించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. 19 నుంచి 26వరకు వెబ్ ఆప్షన్స్
- జూన్ 29న ఫైనల్ (మూడో విడుత) సీటు అలాట్‌మెంట్ విడుదల
- చివరి లిస్టులో సీటు వచ్చిన విద్యార్థులు జూన్ 29 నుంచి జూలై 3వరకు ఆయా కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాలి.
- ఫేజ్ 1, 2, 3లో సీటు వచ్చి ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు నమోదు చేసిన విద్యార్థులు జూన్ 29నుంచి జూలై 5లోగా ఆయా కళాశాలలో చేరడానికి అవకాశం
- జూలై 1 నుంచి 6వరకు డిగ్రీలో చేరిన విద్యార్థులకు ఆయా కళాశాలలో ఓరియంటేషన్ ఉంటుంది.
- జూలై 8నుంచి సెమిస్టర్ -1 తరగతులు మొదలవుతాయి.

దోస్త్‌లో డిగ్రీ అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ఎంజీయూ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలో డిగ్రీలో చేరడానికి నోఫికేషన్ విడుదలైంది. అర్హులైన విద్యార్థులంతా దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దోస్త్ అడ్మిషన్లలో సందేహాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో ఏమైనా తప్పులు జరిగితే వర్సిటీ హెల్ప్‌లైన్ సెంటర్‌కు వచ్చి సవరణ చేసుకునే అవకాశం ఉంది. సందేహాలకు వర్సిటీ హెల్ప్‌లైన్ సెంటర్స్‌లోగానీ, నా ఫోన్ నంబర్ 99483 61250లోగానీ సంప్రదించవచ్చు.

– ఆకుల రవి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, ఎంజీయూ

అడ్మిషన్ల కోసం ఉచిత సేవలు అందిస్తున్నాం

దోస్త్ ద్వారా డిగ్రీలో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు ఉచిత సేవలు అందిస్తున్నాం. నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల, ఐడియల్ కళాశాలలో హెల్ప్‌లైన్ సెంటర్స్ అందుబాటులో ఉంచుతున్నాం. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, రెండు ఎయిడెడ్ కళాశాలలున్నాయి. వీటిల్లో అన్ని రకాల మౌలిక వసతులతోపాటు నిపుణులైన అధ్యాపకులు ఉన్నారు.

– సముద్రాల ఉపేందర్, ప్రిన్సిపాల్, ఎన్జీ కళాశాల, నల్లగొండ

సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, మేధావులు

రచయితలపై దాడి తిరోగమన చర్య

- సామాజిక ఐక్య వేదిక కన్వీనర్ భద్రయ్య

సూర్యాపేట అర్బన్, మే 5 : కాకతీయ యూనివర్సిటీలో సదస్సు నిర్వహిస్తున్న రచయితలపై దాడి తిరోగమన చర్య అని సామాజిక ఐక్య వేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లౌకిక భావనలు కలిగి ఉండడం, వాటిని వెల్లడించడం రాజ్యాంగం కల్పించిన హక్కులన్నారు. కానీ ప్రస్తుతం రోజురోజుకు పతనమవుతున్న రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉన్నట్లు తెలిపారు. హక్కుల పరిరక్షణకు పోరాడుతున్న కవులు, రచయితలు దాడి చేయడం హేమమైన చర్య అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, ప్రముఖ న్యాయవాది తలమళ్ల హసేన్, నాగేందర్, కరీం, వెంకట్, నర్సయ్య, కోటయ్య, యోగానంద్, అంతయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

వలిగొండ, మే 5 : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని దుప్పెల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గాదగోని రోషయ్య(48) ఇంటి వద్ద మోటర్ పైప్‌ను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌వైర్ తగిలి స్పృహ కోల్పోయాడు. రోషయ్యను మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

మోత్కూరు, మే 5 : ఆర్టీసీ డ్రైవర్‌పై గుర్తుతెలియని ద్విచక్రవాహనదారుడు దాడికి పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి మోత్కూరులో జరిగింది. నల్లగొండ డిపోకు చెందిన డ్రైవర్ శివరాత్రి ధనుంజయ తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూరు నుంచి నల్లగొండకు బస్సుతో వెళ్తున్న క్రమంలో వర్షం కురిసింది. దాంతో రోడ్డుపై వరద నిలువడంతో బస్సును నెమ్మెదిగా నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సమయంలో ముందు ఉన్న ద్విచక్రవాహనదారుడికి సైడ్ ఇవ్వాల్సిందిగా హారన్ కొట్టడంతో సదరు వ్యక్తి ఆగ్రహంతో బస్సు ఆపి తనపై రాయితో దాడి చేసినట్లు చెప్పారు. తాను తేరుకునే లోపే బస్సు దిగి పారిపోయాడన్నారు. ఈ మేరకు వెనుక నుంచి వస్తున్న పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో ఉన్న పోలీసులకు జరిగిన విషయంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సత్ప్రవర్తనే విజయానికి సోపానం : రమేశ్

బొడ్రాయిబజార్, మే 5 : సత్ప్రవర్తనే విజయానికి సోపానమని సామాజికవేత్త గుండా రమేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని భగవద్గీత మందిరంలో విద్యార్థులకు నిర్వహించిన ఆధ్యాత్మిక వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమయ పాలన, క్రమ శిక్షణ, సంస్కృతీ సాంప్రదాయాలు వ్యక్తిత్వ లక్షణాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పర్వతం శ్రీధర్, నాగవెల్లి ప్రభాకర్, భగవద్గీత మందిర అధ్యక్షుడు మొరిశెట్టి రామ్మూర్తి, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, నాగవెల్లి దశరథ, దేవులపల్లి ప్రశాంతి, రాగి భాస్కరచారి, శ్రీనివాస్, పర్వతం సంధ్యారాణి, శ్రీరంగం రాము, పబ్బతి వేణుమాదవ్ పాల్గొన్నారు.

బుద్ధ ధర్మం ఆనందదాయకం పుస్తకం ఆవిష్కరిస్తున్న బుద్దిస్ట్‌లు

బుద్ధ ధర్మం ఆనందదాయకం పుస్తకం ఆవిష్కరణ

బొడ్రాయిబజార్, మే 5 : ప్రముఖ రచయిత నటరాజ్ శాఖ్య రచించిన బుద్ధ ధర్మం-ఆనందదాయకం పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక డీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ రాష్ట్ర నాయకుడు గంపల అంతయ్య, న్యాయవాది తలమళ్ల హసేన్ మాట్లాడుతూ.. సరైన వ్యక్తిత్వ నిర్మాణానికి బుద్ధ ధర్మం ఆనందదాయకం ఆచరణీయమన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, సామాజిక న్యాయవేదిక అధ్యక్షుడు భద్రయ్య, తెలంగాణ ఉద్యమ నాయకుడు చెన్నోజు రమణాచారి, బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు గట్టు గోపి, వెంకన్న, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌నాయక్, ఆనంద భాస్కర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

గరిడేపల్లి, మే 5 : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన గుంజ బాబు పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామంలోని కటకం జోగయ్య (కేజే) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాబు కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ చైర్మన్ వేణు రూ.2,500 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కోడి మల్లయ్య, యేడిపాల సత్యనారాయణరెడ్డి, కటకం శ్రీను, ఆవుల నాగయ్య, పి.సైదులు, సుధాకర్, వెంకన్న, సైదాభాషా, నాగరాజు, వీరేశం పాల్గొన్నారు.

ప్రజల కోసం పోరాడేది బీఆర్ఎస్సే

- హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్‌ను..మతతత్వ బీజేపీని ఓడించాలి
- నియోజకవర్గ సమన్వయ కమిటీ ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ప్రచారం నిర్వహిస్తున్న నియోజకవర్గ సమన్వయ కమిటీ ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి

నేరేడుచర్ల, మే 5 : తెలంగాణ రాష్ట్రంలో నివసించే ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీఆర్ఎస్ పార్టీనేనని పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ సమన్వయ కమిటీ ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కోరుతూ ఆదివారం నేరేడుచర్లలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. సీఎం రేవంత్‌రెడ్డి డిసెంబర్ 9నే రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఇప్పుడేమో ఆగస్టు 1లోగా రుణమాఫీ చేస్తామని ఏ ఊరికెళ్తే ఆఊరి దేవుడిపై ఒట్టు వేస్తూ ప్రజలను మరోసారి మోసం చేయడానికి చూస్తున్నట్లు దుయ్యబట్టారు. ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్‌ను.. మతతత్వ బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. జాతీయ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను బీఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, నాయకులు రాములు, పిచ్చిరెడ్డి, సుందరయ్య, శ్రీను, వెంకన్న, రవీందర్, కాశి, రాజేశ్, రాంరెడ్డి, లచ్చిరెడ్డి, లింగయ్య, అంజయ్య, విశ్వనాథం, నగేశ్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని కల్మల్‌చెర్వు, అబ్బిరెడ్డిగూడెం తదితర గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, అధికార ప్రతినిధి రాం సైదులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పి.అంజి, నాయకులు కీత రామారావు, మాశెట్టి శ్రీహరి, బోద సైదిరెడ్డి, యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వర్‌రావు, కల్మల్‌చెర్వు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్గూరి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బచ్చలకూరి శ్రీను పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ పార్టీతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు బెల్లకొండ అమర్, జక్కుల నాగేశ్వర్‌రావు, మలిదశ ఉద్యమకారులు నగేశ్, దొడ్డా నరసింహారావు, ములకల పల్లి రాంబాబు, కోలా శ్రీనివాస్, చంద్రమౌళి, అంజి పాల్గొన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మండల పరిధిలోని కేసారం గ్రామంలో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మెంతబోయిన నాగయ్య, నాయకులు గొర్ల గన్నారెడ్డి, ముది రెడ్డి సంతోశ్‌రెడ్డి, మాలి అనంతరెడ్డి పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

తిరుమలగిరి : లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి కోరారు. మండలంలోని తాటిపాముల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మాజీ ఎంపీపీ సతీశ్‌కుమార్, ఎర్ర శ్రీనివాస్, అంజయ్య, నరేశ్, సురేందర్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి : క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని గానుగుబండ, తూర్పుగూడెం, కొత్తగూడెం, కర్విరాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని కవితారాములుగౌడ్, శ్రీశైలంయాదవ్, పట్టణాధ్యక్షుడు గోపగాని శ్రీను, మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, పూర్ణనాయక్, దుర్గయ్య, శ్రీహరి, సూర్యప్రకాశ్, హరీశ్‌యాదవ్, తునికి సాయిలు, తునికి లక్ష్మి, మాజీ సర్పంచ్ యాకు నాయక్, గుండగాని యాదగిరిగౌడ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : సునీత

సూర్యాపేట టౌన్ : సూర్యాపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి సతీమణి గుంటకండ్ల సునీతాజగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, మే 5 : నెరవేర్చలేని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పాలన అతి తక్కువ సమయంలోనే అస్తవ్యస్తంగా మారిందని, ఇప్పటికే ప్రజలంతా ఆ పార్టీ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. జిల్లా కేంద్రంలోని 26, 35 వార్డుల్లో ఆదివారం ఆమె బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అమలుకు సాధ్యం కాని హామీలను గుప్పించి కాంగ్రెస్ మోసం చేసిందే కాక మరోమారు పార్లమెంట్ ఎన్నికల ముసుగులో వస్తున్న ఆ పార్టీకి ప్రజలంతా ఏకమై ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రశ్నించే గొంతులను పార్లమెంట్‌కు పంపాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శి సవరాల సత్యనారాయణ, బాల సైదులుగౌడ్ పాల్గొన్నారు.

విప్లవ సాంస్కృతిక సేనాని అరుణోదయ రామారావు

- సాంస్కృతిక సంస్థ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి

రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడ, మే 5 : అణగారిన ప్రజల పక్షాన తుదిశ్వాస వరకు తన పాటతో ఉద్యమాలకి ఊపిరి పోసిన విప్లవ సాంస్కృతిక సేనాని, కామ్రేడ్ అరుణోదయ రామారావు అని సాంస్కృతిక సంస్థ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం కోదాడలోని లాల్ బంగ్లాలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వి.నరసింహారావు, రైతు కూలీ సంఘం నాయకులు సత్యనారాయణరెడ్డి, అనంతరామయ్య, వీరబాబు, మైసయ్య, సలీం, కొండలు, సైదులు, నగేశ్, గోపి పాల్గొన్నారు.

'వాలీబాల్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

అనంతగిరి, మే 5 : విద్యార్థులు, యువకులు ఉచిత వాలీబాల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులుగా రాణించాలని గోండ్రియాల హెచ్ఎం శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం పాఠశాల మైదానంలో వేసవి వాలీబాల్ కోచింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు, పీఈటీ రంగారావు మాట్లాడుతూ.. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. విశ్వజ్ఞాచారి, ఏడుకొండలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చెరువులో పడి రైతు మృతి

సూర్యాపేట రూరల్, మే 5 : ప్రమాదవశాత్తు చెరువులో పడి రైతు మృతి చెందిన ఘటన మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు దాసరి మల్లయ్య (60) వ్యవసాయ పనులు ముగియడంతో కొన్ని రోజులుగా బర్రెలను కాస్తున్నాడు. ఆదివారం చెరువు సమీపంలో బర్రెలు కాస్తున్న క్రమంలో చెరువులో దిగిన వాటిని బయటకు తరలించే ప్రయత్నంలో చెరువులోకి దిగిన మల్లయ్య నీట మునిగి చనిపోయినట్లు తెలిపాడు. మల్లయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

- ఏఓ సతీశ్

నడిగూడెం, మే 5 : రైతులందరూ తమ పొలాల్లోని నేల సారవంతం తెలుసుకోవడం కోసం భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి అందె సతీశ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని పలువురి రైతుల పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి మాట్లాడారు. భూసార పరీక్షలు చేయించుకుంటే భూమిలోని పోషక విలువలు తెలుసుకుని తద్వారా పంటలకు ఎరువులు సరిపడా వినియోగించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మోలుగూరి గోపి, రైతులు పాల్గొన్నారు.

గాలి వాన బీభత్సం

- కూలిన చెట్లు
- విరిగిపడ్డ స్తంభాలు, తెగిన విద్యుత్ తీగలు
- గాలికి లేచిపోయిన ఇండ్ల పై కప్పులు

ఆత్మకూర్.ఎస్ : పాతర్లపహాడ్ స్టేజీ సమీపంలో కూలిపోయిన భారీ వృక్షం

ఆత్మకూర్.ఎస్., మే 5 : జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. సాయంత్రానికి ఒక్కసారిగా మారిన వాతావరణం ఈదురు గాలులు, మెరుపులు, ఉరుములతో భయాందోళనను సృష్టించింది. ఆత్మకూర్.ఎస్ మండలంలోని సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై భారీ చెట్లు కూలడంతో పాతర్లపహాడ్ స్టేజీ నుంచి సుమారు 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. నూతనకల్ నుంచి పేషంట్‌తో వస్తున్న అంబులెన్స్ సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. పాత సూర్యాపేట స్టేజీ వద్ద రోడ్డుపై చెట్లు కూలి రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. పాతర్లపహాడ్‌లో సోములు రేకుల ఇంటిపై విద్యుత్ స్తంభం విరిగిపడింది. దాంతో ఇల్లు ధ్వంసమైంది. ఏపూరులో సానబోయిన సోమయ్య తన ఎద్దును ఇంటి ముందు చెట్టుకు కట్టేసి ఉంచగా చె